క్లుప్తంగా

కుర్చీల వితరణ



కుర్చీలు అందజేస్తున్న ఎస్.మల్లేశం-జయ దంపతులు

కోల్‌సిటీ: గోదావరిఖని రమేశ్‌నగర్‌కు చెందిన కొత్త వెన్నెల వరూధినిరెడ్డి గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. సోమవారం వెన్నెల జయంతి కార్యక్రమాన్ని స్థానిక స్వతంత్ర చౌక్‌లో అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలతో కలిసి నిర్వహించారు. వెన్నెల తండ్రి శ్రీనివాస్‌రెడ్డి స్నేహితుడు ఎస్.మల్లేశం-జయ దంపతులు కుర్చీలు అందజేశారు. వెన్నెల తల్లిదండ్రులు శ్రీనివాస్‌రెడ్డి-రజిత దంపతులతో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయి పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌లోకి మాజీ కౌన్సిలర్



దేవకరుణకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: మాజీ కౌన్సిలర్ ఆరె దేవకరుణ కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, గుండేటి రాజేశ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఓదెల: ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తిరుపతి సూచించారు. సోమవారం కనగర్తి, నాంసానిపల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు.

కదనభేరి సభకు తరలిరావాలి

ఓదెల: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానంలో తలపెట్టిన చలో కరీంనగర్ కదనభేరి సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి కోరారు. సోమవారం కొలనూర్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్ తెలిపారు. నాగులపల్లె, చీమలపేట, తేలుకుంట, పెద్దాపూర్, జూలపల్లి, కుమ్మరికుంట, వడ్కాపూర్, కాచాపూర్ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.75లక్షలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారన్నారు.

గ్రామసభల్లో పనులకు తీర్మానాలు

ఎలిగేడు: లోకపేట, ముప్పిరితోట గ్రామాల్లో సోమవారం ప్రత్యేక అధికారుల పాలనలో మొదటిసారిగా గ్రామసభలను నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వేసవిలో నీటి సరఫరా, పారిశుధ్య పనుల నిర్వహణపై చర్చించి పలు తీర్మానాలను చేశారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాధ్యతలు తీసుకున్న సుల్తానాబాద్ ఎస్సై



సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ ఎస్సైగా సీహెచ్ శ్రావణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేసి బదిలీపై ఇక్కడికొచ్చారు.

నిరుపేదలకు టవల్స్ పంపిణీ



సుల్తానాబాద్‌లో టవల్స్ పంపిణీ చేస్తున్న మహేందర్

సుల్తానాబాద్: వేణుగోపాలస్వామి ఆలయం వద్ద పేదలు, యాచకులకు టవల్స్ పంపిణీ చేసినట్లు సుల్తానాబాద్ ఏఎంసీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ తెలిపారు. కందుకూరి సాయినిఖిల్-అఖిల ప్రథమ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మానసిక దివ్యాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ప్రకాశ్‌రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, రమేశ్, కిశోర్, రమేశ్‌శర్మ, వెంకటరమణ, తిరుపతి, ప్రభాకర్‌గౌడ్, సత్యనారాయణ, భాస్కర్, కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సేవాసమితి అధ్యక్షురాలు ఎన్.అలివేణి



రామగుండం: పోటీల్లో పాల్గొన్న మహిళలు

రామగిరి: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలతోనే మానవ ప్రగతి అని ఆర్జీ-3 సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు ఎన్.అలివేణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సెంటినరికాలనీ కమ్యూనిటీ హాల్‌లో వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఏపీఏ జీఎం సతీమణి కె.విజయలక్ష్మితో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, కోఆర్డినేటింగ్ అధికారి గుర్రం శ్రీహరి, డీవైపీఎం వి.సునీల్‌ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు పి.రాజేశం, మతిన్ హుస్సేన్, సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, లేడీస్ క్లబ్ కార్యదర్శి సీహెచ్ గీతారాణి, సేవా కోఆర్డినేటర్ రాయమల్లు పాల్గొన్నారు.

ఎగ్లాస్‌పూర్‌లో ముగ్గుల పోటీలు

రామగుండం: ఎగ్లాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సోమవారం కత్తెరమల్ల రాజేశ్వరి సేవాట్రస్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. బిట్‌బిట్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ పులిపాక దేవేందర్, గౌతం, తూడూరి అంజలి, అరుణ, కత్తెరమల్ల రాజలింగయ్య, తూడూరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు పోలీసుల నోటీసు జారీ



ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో కోరుకంటి, నాయకులు

గోదావరిఖని: ఈనెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎన్టీపీసీ పోలీసులు నోటీసు జారీ చేశారు. ఎన్టీపీసీలోని లక్ష్మీనర్సింహా గార్డెన్ వద్ద బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చందర్ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎన్టీపీసీ టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మేరుగు లింగయ్య ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేతోపాటు అందులో పాల్గొన్న నాయకులను సోమవారం 41ఏ సీఆర్‌పీసీ ప్రకారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి స్టేషన్ బెయిల్ ద్వారా విడుదల చేశారు. వారిలో కుమ్మరి శ్రీనివాస్, ఈదునూరి శంకర్, ఈదునూరి పర్వతాలు, కృష్ణవేణి, పగడపల్లి నారాయణ, గఫార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, బుల్లెట్ శీను, జావిద్ పాష తదితరులున్నారు.

స్వశక్తి రుణాలపై అవగాహన సదస్సు



ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పరికరాలను పరిశీలిస్తున్న మహిళలు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామంలో స్వశక్తి, అసంఘటిత సూక్ష్మ వ్యాపార రుణాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ జిల్లా రిసోర్స్ అధికారి రామకృష్ణ మాట్లాడారు. తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం పీఎంఎఫ్ఎంఈ ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చిరు వ్యాపారాలకు ప్రాసెసింగ్ సంబంధించి కుటీర పరిశ్రమల రుణాల మంజూరు వివరాలపై అవగాహన కల్పించారు. మాజీ కార్పొరేటర్ కందుల స్వరూప, కందుల సతీష్, దాసరి స్వప్న మహేశ్, ఆకాష్, నాగరాజు, పారిజాతం, కన్నూరి శంకర్, కందుల కొమురయ్య పాల్గొన్నారు.

బ్యాండ్ కార్మికులను ఆదుకోవాలి



తహసీల్ కార్యాలయానికి వెళ్తున్న కార్మికులు

ధర్మారం: శుభ కార్యక్రమాల్లో పాల్గొని జీవనోపాధి పొందుతున్న బ్యాండ్ కార్మికుల కుటుంబాలు డీజే సౌండ్ సిస్టమ్‌తో రావటంతో ఆర్థికంగా నష్టపోతున్నాయని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సోమవారం మండల బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కార్యాలయం నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రజితకు వినతి పత్రం అందించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాహెబ్ హుస్సేన్, నాయకులు రాజయ్య, రామయ్య, రఫీ, కల్లెపెల్లి లింగయ్య, ఎదుల్ల అంజయ్య, బిరుదుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి దరఖాస్తుల వెల్లువ



పాలకుర్తి: ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుదారులు

పాలకుర్తి: గృహజ్యోతి పథకం అమలు కానివారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించారు. జీరో కరెంట్ బిల్లు రానివారు తిరిగి ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించిన నేపథ్యంలో.. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కార్యాలయానికి రావడంతో దరఖాస్తుదారులతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. 130 మంది జీరో బిల్లుల కోసం తమ దరఖాస్తులు సమర్పించగా.. వారం రోజుల వ్యవధిలో 200కు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఓదెలలో..

ఓదెల: మండల పరిషత్ కార్యాలయం సోమవారం గృహజ్యోతి లబ్ధిదారులతో కిక్కిరిసిపోయింది. అన్ని గ్రామాల నుంచి తమకు గృహజ్యోతి పథకం కింద జీరో కరెంట్ బిల్లులివ్వాలని కోరుతూ పెద్దసంఖ్యలో దరఖాస్తులను సమర్పించారు.

ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి

సుల్తానాబాద్: మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్‌కు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి తెలిపారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు బడ్జెట్ 2024-2025 సమావేశాన్ని నిర్వహించారు. 2024-25 మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ మొత్తం రూ 960.67లక్షలు కాగా.. 2024-25 సంవత్సరం సాధారణ నిధులు అంచనా ఆదాయం రూ.291.77లక్షలని అన్నారు. అంచనా వ్యయం రూ.307.59 లక్షలు, 2023-24 సంవత్సర సవరణ అంచనా ఆదాయం రూ.270.57లక్షలు, వ్యయం రూ.253.95లక్షలుగా పేర్కొన్నారు. మిగులు ఆదాయం రూ.13.35లక్షలని తెలిపారు. కమిషనర్ కట్ల వేణుమాధవ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, కౌన్సిలర్లు పసెడ్ల మమత, నిషాద్ రఫీక్, ఊట్ల వరప్రదీప్, కూకట్ల గోపి, చింతల సునీత, గొట్టం లక్ష్మి, అనుమల అరుణ, రేవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, కోఆప్షన్లు సయ్యద్ సాజిద్, ఫాతిమాఖలీం, మెంగాని రాధ, మేనేజర్ అలీముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

నేను మోదీ కుటుంబ సభ్యురాలిని..



పోస్టర్‌తో జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి

రామగుండం: నేను మోదీ కుటుంబ సభ్యురాలిని.. దేశ సంక్షేమం కోసం ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్.. 145కోట్ల దేశ ప్రజలు నరేంద్ర మోదీ కుటుంబ సభ్యులు.. పదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తిని చాటి చెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ అని పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నారు. సోమవారం అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో సంధ్యారాణి ఆధ్వర్యంలో మోదీ కా పరివార్ పేరుతో ఇంటింటా పర్యటించారు. పోస్టర్లతో ప్రజలకు మోదీ పాలనపై అవగాహన కల్పిస్తూ భాగస్వాములను చేశారు. బీజేపీ నాయకులు బర్పటి నారాయణ, జాపతి శ్రీనివాస్, కందుల సంతోష్, అర్కుటి హరీష్, బాలసాని శ్రీనివాస్, తిరుపతి, పోరండ్ల రాజు, గన్న శ్రావణ్, అర్కుటి కొమురయ్య, రాయలింగు, మార్త శ్రీనివాస్, రాజేశ్వరి, సువర్ణ, వజ్రమ్మ, బాలమ్మ, తిప్పని హరీష్ తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



కోనరావుపేటలో భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. సోమవారం కోనరావుపేటలో మండల పరిషత్ సాధారణ నిధులు రూ.3.3లక్షలతో పాఠశాల ప్రహరీ నిర్మాణం, రూ.1.20లక్షలతో పోచమ్మ ఆలయం వద్ద బోరుబావి, గ్రామంలో రూ.7లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. నాయకులు కూసుకుంట్ల రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, రాంగోపాల్‌రెడ్డి, కత్తెర్ల రాయమల్లు, ఆవుల రామయ్య, అనంతరెడ్డి తదితరులున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

రామగిరి: లొంకకేసారం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం ఎంపీపీ ఆరెల్లి దేవక్క భూమిపూజ నిర్వహించారు. ఎంపీటీసీ కొట్టె సందీప్, మాజీ సర్పంచ్ ఎండీ మంజూర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరవేణి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఎండీ సలీం, బొయిని శ్రీధర్, నామని రాంమూర్తి, పిట్టల సదానందం, ఇరుగురాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే ప్రత్యేక డ్రైవ్

సుల్తానాబాద్: వార్డు సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకే ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో పారిశుధ్య పనులను సిబ్బంది, అధికారులతో కలిసి పర్యటించారు. కౌన్సిలర్ లక్ష్మి, సిబ్బంది శ్రవణ్‌కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబం మోదీ పరివారమే..

పెద్దపల్లిరూరల్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను వ్యాప్తి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి కుటుంబంలో సభ్యుడేనని బీజేపీ నేతలు అన్నారు. మోదీపై బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలుప్రసాద్‌యాదవ్ చేసిన విమర్శలకు నిరసనగా సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద నాయకులు నిరసనకు దిగారు. మోదీ కా పరివార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూంచినట్లు పట్టణ అధ్యక్షుడు కావేటి రాజ్‌గోపాల్ తెలిపారు. మేకల శ్రీనివాస్, రాజం మహంత, దేవేందర్, రాజేశ్, రమేశ్, సోడాబాబు, సతీష్, వినయ్, సంపత్, మధుకర్, కుమారస్వామి, రాజు, రాజేశం, సతీష్ తదతరులున్నారు.

సైబర్ మోసాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు

జ్యోతినగర్: ప్రజలు సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం నర్రాశాలపల్లి క్రాస్ రోడ్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో సైబర్ విభాగం అధికారులు పాల్గొని పలు విషయాలను వెల్లడించారు. హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్వర్‌కు వైద్య సేవారత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న అన్వర్

గోదావరిఖనిటౌన్: స్థానిక జవహర్‌నగర్‌కు చెందిన ఆర్ఎంపీ ఎస్‌కే అన్వర్ వైద్య సేవారత్న అవార్డు అందుకున్నారు. కరీంనగర్‌లోని గౌతమేశ్వర సాహితీ కళా సేవాసంస్థ, ఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల ఫిలిం భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అన్వర్‌కు అవార్డు అందజేసి శాలువాతో సన్మానించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచులు

రామగిరి: గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని సోమవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు మండలంలోని మాజీ సర్పంచులు వినతి పత్రం అందజేశారు. నాగెపల్లి, రత్నాపూర్, పన్నూర్, బేగంపేట, నవాబ్‌పేట, పెద్దంపేట, ఆదివారంపేట, లద్నాపూర్, చందనాపూర్, సింగరెడ్డిపల్లి మాజీ సర్పంచులు కొండవేన ఓదేలు, పల్లె ప్రతిమ, అల్లం పద్మ, బుర్ర పద్మ, గాజుల ప్రశాంతి, చింతపట్ల నాగరాజు, మైదం కుమార్, బడికల విజయ, దాసరి శంకర్, జగన్నాథుల హరీశ్‌లున్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

జూలపల్లి: మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. కొరెపు సంపత్, దాడి కుమార్, కూసి మహేశ్, మేకల నారాయణ, ఆమరగాని సాయిగౌడ్ తదితరులున్నారు.

నీరందించి పంటలు కాపాడాలి



ఎస్సారెస్పీ ఎస్ఈకి వినతి పత్రం ఇస్తున్న తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్: ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరందించి ఎండుతున్న పంటలను కాపాడాలని కాల్వశ్రీరాంపూర్ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఎస్సారెస్పీ ఎస్ఈ సత్యప్రసాద్‌కు సోమవారం వినతి ప్రతం అందించారు. శ్రీరాంసాగర్ కాలువ నీరందక కాల్వశ్రీరాంపూర్, రాతుపల్లి, గంగారం, కూనారం, ఇదులాపూర్, మొట్లపల్లి, పందిల్ల, మల్యాల, పెగడపల్లి గ్రామాల్లో సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిరప పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్‌రూరల్: సుద్దాల గ్రామ శివారులోని పెట్రోల్ బాంక్ సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం.. నీరుకుల్ల గ్రామానికి చెందిన అడ్డకుండ మెండయ్య, గోదావరిఖనికి చెందిన కనకయ్య ద్విచక్ర వాహనంపై కనుకుల గ్రామంలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కారుతో ఢీకొట్టి డ్రైవర్ పరారయ్యాడు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆధ్యాత్మికం

హుండీ లెక్కింపు



రాయదండిలోని శ్రీచిలుకల రామేశ్వరాలయం

రామగుండం: రాయదండిలోని శ్రీచిలుకల రామేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు హుండీలు, ఇతరత్రా విశేష పూజలకు చెల్లించిన వాటిపై సోమవారం ఆలయ కమిటీ లెక్కించింది. చందాల బుక్ ద్వారా రూ.49,458, అభిషేకం ద్వారా రూ.18,020, హుండీ ద్వారా రూ.17,685 సమకూరింది. ఆలయ కమిటీ చైర్మన్ తోకల కుమార్, గ్రామ సర్పంచ్ ధర్మాజి కృష్ణ, ఉపసర్పంచ్ తాని పవన్‌కుమార్, పాలకవర్గ సభ్యులు తదితరులున్నారు.

గ్రామ దేవతలను ప్రతిష్ఠించాలి

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధి పూసాలలోని బొడ్రాయి గ్రామ దేవతలను ప్రతిష్ఠించాలని పలు కులాల పెద్ద మనుషులు సోమవారం తీర్మానించారు. భూలక్ష్మి, ఊరు కొలుపులు బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠకు అన్ని కులాలు పాల్గొని కమిటీ వేశారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు



హోమ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు

ధర్మారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. సుప్రభాత సేవ, ఆరాధన, యాగశాల ప్రవేశం, ద్వారతోరణ పూజలు, లక్ష్మీనారాయణ హోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణ, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, సామూహిక తులసీ అర్చనతో వేడుకలు ముగిశాయి. జెడ్పీటీసీ సభ్యురాలు పుస్కూరి పద్మజితేందర్‌రావు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సూపరింటెండెంట్‌కు సత్కారం

గోదావరిఖని: బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేసి బదిలీపై హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌కు వెళ్తున్న డాక్టర్ రాజేశ్వర్‌రావును సోమవారం ఘనంగా సన్మానించారు. ఆర్జీ-1 క్వాలిటీ డీజీఎం సాయిప్రసాద్, ఇరుగురాల శ్రీనివాస్, ఈర్ల రాజేశ్, పోయిల రాజేశ్, జనగాం నాగరాజు, గంగారపు వెంకటేశ్వర్లు, బండోజు సాయికుమార్, గాజుల విక్రమ్, దేవి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లోని మేడిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ సింగరేణి అధికారులకు వినతి పత్రం అందించారు.

సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా రాజమౌళి

కోల్‌సిటీ: సదాశయ ఫౌండేషన్ జిల్లా కొత్త కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్‌కుమార్ ప్రకటించారు. గోదావరిఖని శారదానగర్‌లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టి.శ్రవణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేత్ర, అవయవ, శరీర దానంపై విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వారిని చైతన్యవంతం చేసే కార్యక్రమాలను మరింత విస్తృతపరచడం కోసం కొత్త కమిటీల నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా నూతన కమిటీని ఆయన ప్రకటించారు. అధ్యక్షుడిగా రాజమౌళి, గౌరవ అధ్యక్షుడిగా ఎల్.చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలిగా వి.కవిత, ప్రధాన కార్యదర్శిగా ఎల్.రాజమౌళి, ఉపాధ్యక్షుడిగా ఎస్.ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా ఎల్.రాజలింగయ్య, సహా కార్యదర్శిగా సీఎచ్ యోగేష్, సభ్యుడిగా జి.సమ్మిరెడ్డి, సలహాదారులుగా నల్లవెల్లి శంకర్, దేవి లక్ష్మీనర్సయ్య, వైద్య సలహాదారుడిగా డాక్టర్ సందీప్ ఎన్నికయ్యారు. జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు అనంతరాములు, కె.ఎస్.వాసు, శారద, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేని కోరుకంటి చందర్

రామగుండం: కాంగ్రెస్ వంద రోజుల పాలన పూర్తి కాకముందే నియోజకవర్గ అభివృద్ధికి రూ.150కోట్లు నిధులు తీసుకొచ్చి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ అభివృద్ధి బాటలు వేస్తుండగా.. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ పట్టణ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణ ప్రతినిధులు ఇసంపెల్లి అంజులు, అప్పాసి శ్రీనివాస్, ఓదెల రాజమౌళి, సాదు రమేశ్, సుధగోని సతీష్‌గౌడ్, సూర తార తదితరులున్నారు.

మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. సోమవారం స్కూల్‌లో విద్యార్థులను అభినందించారు. ఈనెల 10న వరంగల్ జిల్లాలో జరిగిన 8వ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో జి.హర్షవర్ధన్ కట, స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా.. అరుణ్, రిషివర్ధన్ కట విభాగంలో బంగారు పతకాలు సాధించారని తెలిపారు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు.

సీసీ రోడ్లు ప్రారంభం

ముత్తారం: ఖమ్మంపల్లి, మైదంబండ, సర్వారంలో సోమవారం సీసీ రోడ్లను మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సదానందం ప్రారంభించారు. సర్వారంలో రూ.5లక్షలు, మైదంబండలో రూ.20లక్షలు, ఖమ్మంపల్లిలో రూ.5లక్షల నిధులతో ప్రారంభించారు.

రూ.3.80లక్షలతో బోరుబావి ఏర్పాటు

ముత్తారం: సీతంపేటలోని పెరుకవాడలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరుబావిని సోమవారం ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్ ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.3.80లక్షలతో ఏర్పాటు చేశారు.

యువకుడి అదృశ్యం

గోదావరిఖని: ద్వారకానగర్‌కు చెందిన సురేష్(35) అదృశ్యమయినట్లు గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపారు. ఈనెల 8న ఇంట్లో నుంచి మెకానిక్ పని చేసేందుకు వెళ్లి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు.